క్లుప్తంగా

ట్రాన్స్‌ఫార్మర్ల దొంగల అరెస్ట్



వినుకొండ(నూజెండ్ల): పలు ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్‌లను పగలగొట్టి కాపర్‌వైర్ లను దొంగిలించే ప్రకాశం జిల్లాకు చెందిన నలుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ జి.అని ల్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఐన వోలు పోలీస్‌స్టేషన్ వద్ద బుధవారం జరిగిన సమావేశంలో ఎస్‌ఐ అనిల్‌కుమార్ మాట్లా డుతూ నూజెండ్ల మండలంలోని ఉప్పల పాడు గ్రామంలో గుండ్లకమ్మ వాగు బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆటోలో నలుగురు వ్యక్తులు మూడు గోతాల్లో కాపర్ అచ్చులను, సర్వీసు వైర్ ముక్కలను తీసు కొని ఉప్పలపాడు గ్రామం వైపు నుంచి వినుకొండ వైపు వెళ్తుండగా వారిని అదు పులోకి తీసుకున్నామని తెలిపారు. విచారిం చగా ప్రకాశం జిల్లాకు చెందిన రాసిగిరి శ్రీను, నాగులూరి సుధాకర్, నాగులూరి సం సోన్, పోలా అంకాలు నలుగురు కలిసి నూజెండ్ల, బొల్లాపల్లి, వినుకొండ, సంత మాగులూరు, బల్లికురవ, అద్దంకి పరిసర ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లను పగలగొట్టి కాపర్‌వైర్‌ను దొంగిలించే వారిగా గుర్తిం చినట్లు తెలిపారు. వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు వివరించారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన



వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని జాషువా కళాప్రాంగణంలో నవోదయ మైత్రి సొసైటీ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించా రు. ఈ మేళాలో మొత్తం 300 మంది అభ్య ర్థులు పాల్గొనగా 10 కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అనంతరం ఎంపికైన వారికి నియామక పత్రాలను అంద జేశారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న నవోదయ మైత్రి సొసైటీ చేస్తున్న సేవలను పలువురు అభినందించారు. కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కూకట్లపల్లి ప్రసాద్, ఎంఆర్‌పీఎస్ నాయకులు రెడ్డిబో యిన ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార రథాలు ప్రారంభం



వినుకొండ టౌన్: పట్టణంలోని కొండపై వెలసిన గంగా పార్వతీ సమేత రామలింగే శ్వర స్వామి ఆలయ పున: నిర్మాణ శంకుస్థా పన కార్యక్రమం వినుకొండ పట్టణ అభివృ ద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 8న నిర్వహిస్తున్న నేపథ్యంలో, ప్రచార ఆటోల ను కొండ ఘాట్ రోడ్డు వద్ద బుధవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతి థిగా గౌరవ అధ్యక్షులు పెండేల పుల్లారావు హాజరై, జెండా ఊపి నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజలకు ఆహ్వానం పలు కుతూ ప్రచార రథాలను పంపించారు. కార్య క్రమంలో ఆలయ చైర్మన్ పులిపాటి రామా రావు, వైస్ చైర్మన్ గంథం బాలిరెడ్డి, ములకా రామతులసి రెడ్డి, అభివృద్ధి కమిటీ సభ్యులు రెడ్డి నగేష్, జాజుల మాల్యాద్రి, గజవల్లి నాగపవన్, చందోలు మల్లిఖార్జునరావు, సేవకులు పాల్గొన్నారు.

20న భక్తిగీతాల పోటీలు

వినుకొండ(నూజెండ్ల): వినుకొండ రూరల్ మండలంలోని దొండపాడు గ్రామంలో శ్రీ నిదానంపాటి శివలక్ష్మి అమ్మవారి 15వ తిరు నాళ్ల మహోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 20వ తేదీన భక్తిగీతాల పోటీలు నిర్వహి స్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలి పారు. ఈ పోటీల్లో సినిమా, ప్రైవేటు భక్తిపా టలు మాత్రమే పాడాలని, 12 సంవత్స రాలు దాటిన ప్రతిఒక్కరూ అర్హులని, విజేత లైన వారికి ప్రథమ బహుమతి రూ.20వేలు, ద్వితీయ బహుమతి రూ.10వేలు, తృతీయ బహుమతి రూ.5వేలు చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9676259830 నంబరును సంప్రదించాల న్నారు.

లారీని అడ్డగించి దోపిడీ

నరసరావుపేట రూరల్: లారీని అడ్డగించి డ్రైవర్ వద్ద ఉన్న చైన్, నగదును దోచుకెళ్లిన ఘటన మంగళవారం అర్ధరాత్రి చోటుచేసు కుంది. చిలకలూరిపేట రోడ్డు లలితాదేవి కాలనీ సమీపంలో లారీని ద్విచక్రవాహనం పై వచ్చిన ముగ్గురు దుండగులు అడ్డగించా రు. డ్రైవర్‌ను బెదిరించి అతని వద్ద వెండిచై న్, నగదు దోచుకెళ్లారు. బాధితుడు 100కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేశాడు. సమాచారం అం దుకున్న రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని లారీ డ్రైవర్‌ను విచారిం చారు. అతని ఇచ్చిన సమాచారంతో అను మానిత యువకులు ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమం..

- అన్ని వర్గాల్లో సంతోషం
- వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని
- గణపవరంలో గడప గడపకు కార్యక్రమం



లబ్ధిదారులతో మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని

నాదెండ్ల: నవరత్నాలతో ప్రతి ఇంటికీ సం క్షేమాన్ని చేకూర్చి అన్ని వర్గాల్లో సంతోషం నిం పిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలు మరింత అండదండగా నిలవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని చెప్పారు. గణపవరం గ్రామంలో బుధవారం ఎనిమిదో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అం దించిన సంక్షేమ పథకాలు అమలౌతున్న తీరును ప్రజలతో మమేకమై తెలుసుకున్నారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు, విద్యార్థులు, యువతను పలకరిస్తూ ప్రభుత్వ పనితీరుపై వారి అభిప్రా యాలు తెలుసుకుంటూ, ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కార్యక్రమాన్ని సాగించారు. 2,3 వార్డు ల్లోని తిమ్మాపురం డొంక, రాజీవ్‌గాంధీ కాల నీలోని ఏడెకరాల్లో గడప గడపకు వెళ్ళి ప్రజలను కలిసి మాట్లాడారు. రాష్ట్ర చరిత్రలో కనీవినీ రీతి లో సంక్షేమ పథకాలు అమలౌతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, అధికా రంలోకి వచ్చిన మరుక్షణం నుంచి అమలు చేసి చూపించిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. గతంలో పింఛను రావాలన్నా జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగి ఉసూరుమన్న ఎందరో బాధితు లకు, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో తలు పుతట్టి వలంటీర్ల ద్వారా పింఛను అందిస్తూ ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ఆండగా నిలి చిందన్నారు. మూడేళ్ల పాలనలో 5 లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి యువతకు వెన్ను దన్నుగా నిలిచామన్నారు. అమ్మఒడి, ఫీజు రీయింబర్స్‌మెంట్, అందరికీ ఇళ్లు, ఆరోగ్యశ్రీ, చేతి వృత్తులకు చేయూత వంటి విశిష్ట పథకా లతో ప్రతి గడపకు ప్రభుత్వ సాయం చేరుతుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల మత ప్రాంత పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ సం క్షేమ పథకం అందని కుటుంబం అంటూ లేదన్నారు. నివేశన స్థలాలు, పక్కా ఇళ్లు, పిం ఛన్లు, విద్య, వైద్య రంగాల్లో సాయం వంటి ఎన్నో కార్యక్రమాలు మన రాష్ట్రంలో అమలౌతు న్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని మరోదఫా ఆదరించి భారీ మెజార్టీతో గెలి పించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ, వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వ రరావు, మార్కెట్ యార్డు చైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు విడదల గోపీ, మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందర రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాట్రు రమేష్, కౌన్సిలర్లు పిల్లి సాగర్‌బాబు, షేక్ ఆదంవలి, తులం సుధాకర్, నాలుగోవార్డు ఇన్‌చార్జి కాటా వెంకటేశ్వర్లు, నాయకులు మండ్రు జ్ఞానయ్య, బొంతా యోహాను, మర్రి దుర్గారావు, నాగళ్ళ సాంబశివరావు, బొంతా మరియబాబు, పుల్ల గూర రమేష్, మెడికల్‌షాపు శ్రీనివాసరావు, మహమ్మద్, నాగుల్‌మీరా, నల్ల నాసరయ్య, లిం గారెడ్డి, పిచ్చిబాబు, తాళ్లూరి ప్రభుదాసు, ఎల్‌ఐ సీపోలయ్య, షేక్ బాజీ, పెనుమల ప్రభుదాసు, భీమయ్య, ఆముదాలపల్లి ఆంజనేయులు, కోటే శ్వరరావు, గాలి హనుమంతరావు ఉన్నారు.

ఇస్లాంపేటలో ముమ్మరంగా గడప గడపకు పనులు



నరసరావుపేట: పట్టణంలోని ఎనిమిదవ వార్డు ఇస్లాం పేట, వెంగళరెడ్డి కాలనీల్లో గడపగడపకు మన ప్రభు త్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.20 లక్షలతో మూడు కల్వర్టులు, ఆరుచోట్ల డ్రెయిన్లు, 100 మీటర్ల సీసీ రోడ్డు, మరో 250 మీటర్ల మంచినీటి పైపులైను పనులు చేపట్టారు. బుధవారం ఆ పనులను వార్డు ఇన్‌చార్జ్‌లు షేక్ కరిముల్లా, సయ్యద్ ఖాజా పర్య వేక్షించారు. తమ వార్డులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజలు తెలియ చేసిన సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి సూచనతో మున్సిపల్ అధికా రులు పనులు చేపట్టారన్నారు. మరో పది రోజుల వ్యవధిలో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబా టులోకి తీసుకొస్తామన్నారు.

టీడీపీ అభివృద్ధి అంతా శిలాఫలకాల్లోనే!

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- అంగలూరు సహకార సంఘం పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం



రైతులు పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొల్లా, నాయకులు

ఈపూరు: ప్రాథమిక సహకార సంఘాల ద్వారా కోట్ల రూపాయల రుణాలను అందించి రైతులను అన్నివి ధాలుగా ఆదుకుంటున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు అన్నారు. మండలంలోని వనికుంట వద్ద బొల్లా బ్రహ్మనాయుడు రహదారికి ఆర్చీని బుధ వారం మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం అంగ లూరు సొసైటీ సహకారంతో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ అభి వృద్ధి అంటే చేసి చూపించాలి కాని మాటలతో కాద న్నారు. అంగలూరు, ఈపూరు సహకార సంఘాల ఆధ్వర్యంలో రెండు పెట్రోల్ బంక్‌లు, 4 గోడౌన్‌లు ఏర్పాటు చేశారని, ఒక్కొక్క సొసైటీ తరపున రైతు లకు రూ.50 కోట్ల వరకు రుణాలు అందించారని అన్నారు. రైతులకు అన్ని విధాలుగా సహకార సం ఘాలు తోడ్పాటను అందిస్తున్నాయన్నారు. సబ్సిడీ లోన్లు, వ్యవసాయ రుణాలు మార్టిగేజ్ రుణాలు అం దిస్తున్నాయని, ఇది ఒక్క వైఎస్సార్ సీపీ ప్రభుత్వా నికే సాధ్యమైందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం లో నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొం గళి అక్కడే అన్నచందంగా ఉందని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి ఏ విధంగా జరిగిందో ప్రజలే చూడాల న్నారు. ఈపూరు మండలానికి వస్తే వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు కోటి రూపాయల వ్యయంతో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ భవనం, రూ.6 కోట్లతో ప్రభుత్వ వైద్య శాల నిర్మాణం జరుగుతుందని, వనికుంట వద్ద సుమారు రూ.4 కోట్లతో మోడల్ స్కూల్ నిర్మాణం జరుగుతుందని, గత టీడీపీ ప్రభుత్వంలో జీవీ ఆం జనేయులు మోడల్ స్కూల్‌కు స్థలం కూడా చూపిం చ లేకపోయారన్నారు. గత ప్రభుత్వంలో శిలాఫల కాల ప్రారంభోత్సవాలు తప్ప భవనాల ప్రారంభో త్సవాలు ఎక్కడా జరగలేదన్నారు. నేడు చేసే అభివృ ద్ధిని మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఓర్చుకోలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, వినుకొండలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. వినుకొండపై గుడి పునఃని ర్మాణం చేసి గిరిప్రదక్షిణకు అనువుగా గుడిని తీర్చిది ద్దుతున్నామన్నారు. జీవీ ఆంజనేయులు గెస్ట్‌హౌస్ ఎన్‌ఎస్‌పీ కాలువపై ఆక్రమించి కట్టారని, ఇది ఆయన భూదందాలో ఒక భాగమన్నారు. తండ్రీకొ డుకులు రాష్ట్రంలో తిరుగుతూ అబద్ధాలు చెబుతూ ప్రజలను నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. తాము అధికారంలోకి వస్తే పీకుతాం, పొడుస్తామని అంటున్నారని, మీరు అధికారంలోకి వచ్చేది లేదు, జరిగే పని కాదని, కనుక తండ్రీకొడుకులు ఎదురెదు రుగా కూర్చొని ఏడ్వడం తప్ప చేసేదేమీ లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారం కోసం పిచ్చిపట్టిన వాడిలా రాష్ట్రం మొత్తం తిరుగుతున్నార ని, అందుకు లోకేశ్ కూడా వంతపలకడం ప్రజలం దరూ గమనిస్తున్నారన్నారు. అనంతరం మండల పరిధిలోని రీసర్వే పూర్తయిన వనికుంట గ్రామానికి చెందిన రైతులకు పాస్‌పుస్తకాలను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చౌదయ్య, అంగలూరు సహకార సంఘం అధ్యక్షుడు దుడ్డుగుల శ్రీనివాస రావు, మండల పార్టీ అధ్యక్షుడు కోపెల దేవరాజ్, గోనుగుంట్ల వెంకటహనుమయ్య, శాకమూరి బుచ్చయ్య, సొసటీ మెంబర్లు బొద్దు వెంకటరెడ్డి, ఓబులశెట్టి రామస్వామి, వైఎస్సార్ సీపీ నాయకులు దుడ్డుగుల జానయ్య, సన్నెబోయిన కొండలు, గోలి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ సుధాకర్, సీఈవో కన్నెదారి కోటేశ్వరరావు, అంగలూరు, వనికుంట గ్రామపార్టీ నాయకులు పాల్గొన్నారు.

పేదల కోసం వైద్యరంగానికి ప్రాధాన్యమిచ్చారు

- ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి
- రూ.18.50 లక్షల సీఎంఆర్ చెక్కులు పంపిణీ



చెక్కులు పొందిన లబ్ధిదారులతో ఎమ్మెల్యే

నరసరావుపేట: రాష్ట్రంలో పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఎన్న డూలేని విధంగా వైద్యరంగానికి అత్యంత ప్రాధా న్యతనిస్తూ కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో అనారో గ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికి త్స పొందుతున్న నరసరావుపేట, రొంపిచర్ల మం డలంలోని 11 మంది పేదలకు ముఖ్యమంత్రి సహా యనిధి ద్వారా మంజురైన రూ.18.50 లక్షల చెక్కు లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో కవర్‌కాని జబ్బులతో బాధపడుతున్న పేదవారికి, అత్యవసరంగా చికిత్స చేయించుకుని ఆ బిల్లులను ప్రభుత్వానికి సమర్పిం చిన వారికి సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహా యం అందజేయటం జరిగిందన్నారు. సీఎం జగన్ వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొ స్తున్నారన్నారు. నియోజకవర్గంలో మూడు పీహెచ్ సీలను రూ.3.5 కోట్లతో ఆధునీకరించటం జరిగిం దన్నారు. విప్పర్లరెడ్డిపాలెంలో రూ.2.5 కోట్లతో నూతన పీహెచ్‌సీ నిర్మాణం చేయటంతో పాటు కోటప్పకొండ, రొంపిచర్లలో రూ.80 లక్షలు చొప్పున నిధులతో ఆధునీకరించటం జరిగింద న్నారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాలను రూ.3.5 కోట్లతో మౌలిక వసతులు కల్పించటం జరిగింద న్నారు. జిల్లాకు ఒక మెడికల్ కళాశాల నిర్మాణంలో ఈ ఏడాది ఐదు మెడికల్ కళాశాలలను ప్రారంభిం చబోతున్నారన్నారు. హాస్పిటళ్ల సంఖ్య పెరగటంతో పాటు సేవల సంఖ్య కూడా పెరిగిందన్నారు. మం దులు, పరీక్షలు అన్నీ ఉచితంగా ఇవ్వటం జరు గుతుందన్నారు. రాష్ట్రంలో ఈనెల 15 నుంచి జగన న్న ఆరోగ్య సురక్ష ప్రారంభించటం జరుగుతుంద న్నారు. ప్రతి ఇంటినీ సర్వేచేసి ఆరోగ్య సమస్యలు కనుక్కొని వారికి కావల్సిన వైద్యసేవలు అందజే యటం జరుగుతుందన్నారు. సమావేశంలో లబ్ధి దారులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

పాల ఉత్పత్తి ద్వారా మహిళలు ఆర్థిక ఎదుగుదల



రుణమేళాలో మాట్లాడుతున్న పశుసంవర్థక శాఖ ఏడీ శ్రీనివాసమూర్తి

బొల్లాపల్లి : పాడిపరిశ్రమ అభివృద్ధికి జగనన్న పాల వెల్లువ ద్వారా మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని పశుసంవర్థక శాఖ ఏడీ పి.శ్రీనివా సమూర్తి అన్నారు. రుణమేళా కార్యక్రమంలో భాగం గా మండలంలోని గరికపాడు, మేళ్లవాగు, కనుమలచె రువు, పలుకూరు గ్రామసచివాలయాల పరిధిలో మహిళా పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా రైతులకు పాడిద్వారా పాల ఉత్పత్తి అధికం చేసి అభివృద్ధి సాధనకు చేయూతని స్తుందన్నారు. జీడీసీసీ బ్యాంక్ ద్వారా పాడి గేదెలు కొనుగోలుకు లక్ష రూపాయల లోపు రుణాలు అందజే యడం జరుగుతుందన్నారు. పాల ఉత్పత్తి దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జగనన్న పాల వెల్లువ కేంద్రాల్లో పాల ఉత్పత్తి పెంచాలన్నారు. మహిళా పాడిరైతులు ఈ రుణాలను పొంది ఆవులు, గేదెలు కొనుగోలు చేసుకొని పాల ఉత్పత్తి ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్ర మంలో పశుసంవర్థక శాఖ వైద్యులు బి.సాల్మన్ సింగ్, జి. కవిత, డీఆర్‌డీఏ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా పాడి రైతులు పాల్గొన్నారు.

టీడీపీవి ఆధారాలు లేని అసత్య ఆరోపణలు

- ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన తనను అస్థిర పరిచేందుకు కుట్రలు
- మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని



చిలకలూరిపేట: ప్రతిపక్ష టీడీపీ నాయకులు ఆధారాలు లేని అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నారని... ముస్లిం మైనార్టీ వర్గానికి చెం దిన తనను అస్థిరపరిచేం దుకు కుట్రలు పన్నుతున్నారని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఆగ్రహం వ్యక్తం చేశారు. పురపాలక సంఘ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్‌లో బుధ వారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ నాయకుల ఆరోపణలను ఆధారాలతో సహా తిప్పికొట్టినా పదే పదే ఆరోపిస్తూ అసత్యాలను సత్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రూ. 2.60 లక్ష లకు జరిగిన ఐరన్ స్క్రాప్‌కు సంబంధించి రూ. 50 లక్షలు అవినీతి జరిగినట్లు ప్రచారం చేయడం దారు ణమని, ఇదే స్క్రాప్‌ను టీడీపీ నాయకులు రూ. 50 లక్షలు ఇచ్చి కొనుగోలు చేస్తారా అని ప్రశ్నించారు. అమృత్ స్కీంకు రూ. 90 కోట్లు పురపాలక సంఘం తన వాటాగా చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. కేవలం రూ. 7 నుంచి రూ. 8 కోట్లు ఆదాయం ఉన్న పురపాలక సంఘం రూ. 90 కోట్లు భరించగలదా అని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో రోడ్లు పగల గొట్టి, అమృత్ స్కీం పూర్తి చేయకుండా వదలివేసిం ది వాస్తవం కాదా అని నిలదీశారు. ఈ పథకంలో రూ. 16 కోట్ల పనులు జరిగితే రూ. 30 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించటం టీడీపీ అసత్య ప్రచారాలకు నిదర్శనమని మండిపడ్డారు. ఇది ఎలా సాధ్యమని నిలదీశారు. అసలు అమృత్ పథ కం పనులు పురపాలక సంఘం నిర్వహించటం లేదని, పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ అధికారులు ఈ పనులు నిర్వహిస్తున్న విషయం తెలుసుకొని మాట్లాడాలని ఎద్దేవా చేశారు. డ్వాక్రా సంఘాలకు సంబంధించిన మెప్మా విభాగం పురపాలక సంఘ కార్యాలయ ప్రాంగణంలో ఉంటుందని, కానీ ఇది ప్రత్యేకమైన విభాగమని వెల్లడించారు. అయినప్ప టికీ దీనిపై వచ్చే ఫిర్యాదులపై చర్యలు తీసుకొనేం దుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. టీడీపీ పాలనాకాలంలో మెప్మా విభాగంలో జరిగిన రూ. 42 లక్షల అవినీతికి టీడీపీ నాయకులు సమా ధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. చెత్త పన్ను వసూళ్లలో ఎవరికైనా రసీదులు ఇవ్వలేదని టీడీపీ నాయకులు నిరూపించాలని చెప్పారు. ఇది మొత్తం ఆన్‌లైన్ ప్రక్రియ అని ఇక్కడ ఎలాంటి అవినీతికి ఆస్కారం లేదని వివరించారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రతినిథ్యం వహిస్తున్న వైద్య ఆరోగ్య శాఖా మంత్రి మున్సిపల్ ఎన్నికల్లో 12 మంది ముస్లింలకు కౌన్సిలర్లుగా అవకాశం కల్పించి, 12 మందిని గెలిపించుకున్నారని, దీంతో పాటు చైర్మన్ పదవి ముస్లింలకు కేటాయించారని వెల్లడించారు. ముస్లింలు కోరిన విధంగా సొంత నిధులతో శ్మశాన వాటిక ఏర్పాటుకు రెండు ఎకరాల భూమి కొను గోలు చేసి ఇచ్చారని, మరో మూడు ఎకరాలు కొనుగోలుకు ప్రభుత్వానికి నివేదించారని వివరిం చారు. ఇలాంటి పరిస్థితుల్లో ముస్లింలు ఆమె పట్ల కృతజ్ఞతా భావంతో ఉండటం జీర్ణించుకోలేక, ఒక పద్ధతి ప్రకారం ముస్లింనైన తనను అస్థిర పరిచేం దుకు, అభాసుపాలు చేసేందుకు పద్ధతి ప్రకారం కుట్రలకు పాల్ప డుతున్నారని ఆరోపించారు. ఎలాంటి ఆరోపణలకైనా ఆధారాలతో సహా సమా ధానాలు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

ద్విచక్ర వాహనం చోరీపై కేసు నమోదు

నాదెండ్ల: గణపవరం గ్రామానికి చెందిన పెట్లూరి హరికృష్ణ ద్విచక్రవాహనం ఇటీవల చోరీకి గురైంది. బాధితుడు హరికృష్ణ ఇంటి ముందు నిలిపి ఉంచిన తన హీరోహోండా హెచ్‌ఎఫ్ డీలక్స్ వాహనం చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేయటంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆసుపత్రికి ఎక్స్‌రే వీవర్ మిషన్ అందజేత

సత్తెనపల్లి(ముప్పాళ్ళ): సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరె క్టర్ కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో ఎక్స్‌రే వీవర్ మిషన్‌ను ఆసు పత్రి సూపరింటెండెం ట్ లక్ష్మణ్‌రావుకు బుధ వారం అందించారు. రామకృష్ణ తన మిత్రు ని సహాయంతో సుమారు రూ.10వేలు విలువ చేసే రెండు మిషన్స్‌ను అందించా రు. ఆసుపత్రి సూప రింటెండెంట్ లక్ష్మణ రావు మాట్లాడుతూ ఎంఆర్‌ఐ, సిటీ స్కానింగ్ చూడటానికి ఈ మిషన్లు ఎంతో ఉపయోగపడతా యని, ఆసుపత్రి అవ సరతలు తీర్చడంలో అభివృద్ధి కమిటీ డైరె క్టర్ కొత్త రామకృష్ణ ముందుంటున్నారని అభినందించారు. అభి వృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లా డుతూ ఈ మిషన్ వల్ల ఎక్స్‌రేలో ఉన్న మార్పు లను ఖచ్చితంగా నిర్ధా రించవచ్చన్నారు. వ్యాధి నిర్ధారణ జరప వచ్చని, జనరల్ మెడి సిన్‌కి, ఆర్థోపెడిక్ విభా గానికి ఒక్కొక్కటి అం దజేశామని తెలిపారు.

ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



ప్రథమ బహుమతి సాధించిన చిన్నారి జ్యోతికి బహుమతి అందిస్తున్న కమిటీ సభ్యులు



శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు



సంతానవేణు గోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక అలంకరణలో స్వామివారు

వినుకొండ టౌన్: శ్రీ కృష్ణుడు జననం, ఆయన బోధిం చిన భగవద్గీత సారాన్ని నేటితరం విద్యార్థినీ విద్యా ర్థులు అనుసరించాలని గీతమ్స్ విద్యా సంస్థల కర స్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి పిలుపునిచ్చారు. శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని పట్టణంలోని నర సరావుపేట రోడ్డులోని గీతమ్స్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో వేడుకలను బుధవారం ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యా ర్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలో చూపరులను ఆకట్టుకోగా, రంగురంగుల రంగవల్లులను చిన్నారు లు రూపొందించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆయన శుభాకాంక్షలను తెలియచేశారు. డైరెక్టర్ సి.హెచ్.నారాయణ, ప్రిన్సిపల్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నాదెండ్లలో కృష్ణాష్టమి వేడుకలు

నాదెండ్ల: మండలంలో కృష్ణాష్టమి వేడుకలు బుధ వారం ఘనంగా జరిగాయి. గణపవరంలో నూతనం గా నిర్మించిన కోదండరామాలయంలో కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా పూజారి దర్శి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయం త్రం ఆలయం ఎదుట ఉట్టికొట్టే పోటీలు జరిగాయి. గ్రామానికి చెందిన 8వ తరగతి చదువుతున్న జ్యోతి ప్రథమ బహుమతి సాధించింది. కమిటీ సభ్యులు కెల్లంపల్లి సుందరరావు, అచ్చయ్య, గాలిబుచ్చయ్య, ఐతా శ్రీనివాసరావు బహుమతులు అందించారు. గణ పవరంలో కొలువైయున్న సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా బుధవారం నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యా యి. పూజారి ద్వాదశి కేశవాచార్యులు ఆధ్వర్యంలో సుదర్శన హోమం నిర్వహించారు. సాయంత్రం శాం తి కల్యాణం నిర్వహించారు. చివరిరోజు గురువారం చక్రస్నానం, గ్రామోత్సవం, పవలింపు సేవ జరగనుం ది. కార్యక్రమంలో ఆలయ ట్రస్టీలు వెంకట శ్రీవత్సవ, శరవణ్ కుమార్, ఆగత్యు ఉన్నారు.

బదిలీ చేసింది నా విద్యార్హతను చూసే...

- రాజకీయ ఒత్తిళ్లు లేవని స్పష్టం చేసిన ఎంఈ శ్రీనివాసరావు
- ఎల్లో మీడియా కథనాన్ని ఖండించిన అధికారి

నరసరావుపేట: పదోన్నతిపై తన బదిలీ జరిగిందే కాని, రాజకీయ కారణాలతో జరగలేదని మున్సిపల్ ఇంజనీర్ డి.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. పురపాలక కార్యాలయంలో ముఖ్యమైన అధికారుల బదిలీలు రాజకీయ కారణాలతోనే జరుగుతున్నాయంటూ ఒక పత్రిక (సాక్షికాదు)లో వచ్చిన వార్తను ఆయన ఖండిం చారు. దీనిపై వివరణ ఇస్తూ ప్రతి ఉద్యోగికి బదిలీ అనేది సర్వసాధారణన్నారు. 1992లో ఆర్‌ఈసీ వరం గల్‌లో ఇంజనీరింగ్ చేస్తుండగా ఎంటెక్ స్ట్రక్చర్స్‌లో పట్టా పొందటం జరిగిందన్నారు. ఆ విద్యను దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం వెలగపూడిలో సెక్రటేరియట్, అసెంబ్లీ భవనాలు నిర్మాణం చేసిన అనుభవంతో ప్రస్తుతం ఏపీఎంఎస్‌డీసీ ద్వారా ప్రభుత్వం ప్రతి జిల్లాలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల బహుళ అంత స్తుల నిర్మాణ పనులను పర్యవేక్షించేందుకు తనను బదిలీ చేసిందన్నారు.